APTEL/26A5612

# తెలుగు స్వరం

సామాన్యుడి గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

అనంతపురం | శుక్రవారం 11 సెప్టెంబర్ 2026 | సంపుటి : 1 | సంచిక : 74 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | పేజీలు : 8 | వెల : 2/-

## బంగాళాఖాతంలో అల్పపీడనం



- అనకాపల్లి జిల్లాలో దంచికొట్టిన వాన
- మత్స్యకారులకు హెచ్చరిక
- ఉత్తర బంగాళాఖాతంలో కొత్తగా అల్పపీడనం
- దీని ప్రభావంతో ఉత్తరాంధ్ర జిల్లాలపై ఈ అల్పపీడన ప్రభావం ఉంటుందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ అధికారులు వెల్లడి

**అమరావతి**

ఉత్తర బంగాళాఖాతంలో కొత్తగా అల్పపీడనం ఏర్పడింది. దీని ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వాతావరణంలో అనూహ్య మార్పులు చోటు చేసుకోనున్నాయి. ముఖ్యంగా ఉత్తరాంధ్ర జిల్లాలపై ఈ అల్పపీడన ప్రభావం ఉంటుందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ - మిగతా3లో

## అంతరిక్షం అందరిదీ,.. బాధ్యత కూడా సమష్టిగా ఉండాలి



- పారిస్‌లో జరుగుతున్న అంతర్జాతీయ స్పేస్ సమ్మిట్‌లో మోదీ వర్చువల్ ప్రసంగం
- అంతర్జాతీయ చట్టాల ఆధారంగా సురక్షిత, శాంతియుత, సుస్థిర అంతరిక్ష వ్యవస్థకు భారత్ మద్దతు
- 'శతాబ్దాలుగా అంతరిక్షం మానవ ఊహాశక్తికి స్ఫూర్తినిచ్చింది
- ఇప్పుడు అంతరిక్ష సాంకేతికత భూమిపై జీవన విధానాన్ని ప్రభావితం చేస్తోంది



## చైనా షిప్‌యార్డ్‌లో అగ్నిప్రమాదం

- కార్గో నౌకలో 20 మంది మృతి
- చైనాలోని కింగ్‌డావో షిప్‌యార్డ్‌లో కార్గో నౌకలో భారీ అగ్నిప్రమాదం
- ఈ దుర్ఘటనలో 20 మంది సిబ్బంది మృతి, ఐదుగురు గల్లంతు
- మరమ్మతుల కోసం ఆగిన 'ఓషన్ మెలోడీ' నౌకలో ఘటన
- సహాయక చర్యలు వేగవంతం చేయాలని అధ్యక్షుడు జిన్‌పింగ్ ఆదేశం

## ఏపీ రైల్వే కనెక్టివిటీకి కేంద్రం గ్రీన్ సిగ్నల్

- అశ్వినీ వైష్ణవ్‌కు చంద్రబాబు కృతజ్ఞతలు
- దక్షిణాదిలో భారీ మల్టీ-ట్రాకింగ్ ప్రాజెక్టులకు కేంద్రం పచ్చజెండా ఊపింది
- ఈ ప్రాజెక్టు ద్వారా ఏపీ , తెలంగాణతో పాటు తమిళనాడు, కర్ణాటకలకు మేలు కలుగజేస్తుంది
- రూ.10 వేల 21 కోట్ల అంచనా వ్యయంతో పట్టాలెక్కనుంది



**అమరావతి**

రైళ్ల రద్దీకి ఇక చెక్. సరుకు రవాణాలో సరికొత్త వేగం. 2030 నాటికి దక్షిణాది రైల్వే నెట్‌వర్క్ సరికొత్త హంగులతో దర్శనమివ్వబోతోంది. దక్షిణ భారతదేశ రవాణా రంగానికి సరికొత్త జవసత్వాలు అందిస్తూ, దశాబ్దాల రైళ్ల రద్దీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు కేంద్ర ప్రభుత్వం మెగా ప్లాన్ సిద్ధం చేసింది. ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ భేటీలో రూ.10,021 కోట్ల భారీ అంచనా వ్యయంతో 5 మల్టీ-ట్రాకింగ్ రైల్వే ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా నాలుగు దక్షిణాది రాష్ట్రాల మీదుగా 540 కిలోమీటర్ల మేర సాగే ఈ రైల్వే విస్తరణ, అటు ప్రయాణికులకు ఇటు సరకు రవాణాకు పెను మార్పులు తీసుకురాబోతోంది. తిరుమల శ్రీవారి భక్తులకు కనెక్టివిటీ కష్టాలు తీరనున్నాయి. రేణిగుంట-అరక్కోణం - మిగతా3లో



## 18 ఏళ్లలోపు పిల్లల సోషల్ మీడియా వినియోగం

- కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసులు
- పిల్లల ఆన్‌లైన్ భద్రతపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
- మైనర్లు సోషల్ మీడియా, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లను వినియోగించడంపై రక్షణ చర్యలు కోరుతూ పిటిషన్
- దీనిపై కేంద్రానికి నోటీసులు జారీ చేసిన అత్యున్నత న్యాయస్థానం

## 9 లక్షల ఎకరాల ఫ్రీ హోల్డ్ భూములకు రిజిస్ట్రేషన్

- 28 లక్షల ఎకరాలు 22--ఏ జాబితా నుండి తొలగింపు
- దీర్ఘకాలిక భూసమస్యలకు శాశ్వత పరిష్కారం
- కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో మంత్రి అనగాని సత్యప్రసాద్



**అమరావతి**

రాష్ట్రంలో శతాబ్దాల కాలంగా కొనసాగుతున్న భూసమస్యలకు చరమగీతం పాడుతూ, భూయజమానులకు వారి ఆస్తులపై సంపూర్ణ హక్కులు కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు స్టాంపుల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు. గురువారం సచివాలయంలో నిర్వహించిన కలెక్టర్ల కాన్ఫరెన్స్ ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో ఫ్రీ హోల్డ్ చేసిన భూముల్లో నిబంధనల ప్రకారం ఉన్న 9 లక్షల ఎకరాలకు రిజిస్ట్రేషన్లకు అవకాశం - మిగతా3లో

## రిజిస్టర్డ్ పార్టీగా టీవీకే ఈసీ అధికారిక గుర్తింపు



- ప్రజలకు విజయ్ కృతజ్ఞతలు
- తమిళగ వెట్రి కళగం (టీవీకే)కు ఎన్నికల సంఘం గుర్తింపు
- తమిళనాడు, పుదుచ్చేరిలో రిజిస్టర్డ్ రాజకీయ పార్టీగా గుర్తింపు



## కుంభకోణాల చరిత్రలో చంద్రబాబు ఓ ఆణిముత్యం

- కొడుకును కాపాడుకునే ఆరాటంలో డీఎస్సీ స్కామ్‌ను నిర్వీర్యం
- తప్పుడు సర్టిఫికెట్లతో ఉద్యోగాలు.. పై నుంచి కింది స్థాయి వరకు కుమ్మక్కు
- మీడియా సమావేశంలో వైయస్ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి

**తాడేపల్లి**

చంద్రబాబు కుంభకోణాల చరిత్రలో డీఎస్సీ స్కామ్ అనేది ఓ ఆణిముత్యమని వైయస్ఆర్‌సీపీ అధినేత, మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఎద్దేవా చేశారు. గురువారం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ప్రెస్‌మీట్‌లో డీఎస్సీ అంశాలపై ఆయన సుదీర్ఘంగా మాట్లాడారు. డీఎస్సీ స్కామ్‌ను దగ్గరుండి నిర్వీర్యం చేస్తున్నారని, కొడుకును కాపాడుకోవాలనే ఆరాటంలో చంద్రబాబు ఉన్నారని వైయస్ జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుతూ వ్యవస్థలపై నమ్మకం లేకుండా చేస్తున్నారని అన్నారు. ఇలాంటి స్కామ్‌ల వల్లే కాక్రోచ్‌లు (కాక్రోచ్ జనతా పార్టీ.. జెన్ జీ ఉద్యమాన్ని - మిగతా3లో

## ఫలితాలు కన్పించాలి



- నాకు వాస్తవ నివేదికలు కావాలి
- కరవు ప్రాంతాలకు నీళ్లిస్తేనే నాకు సంతృప్తి
- కలెక్టర్లు, అధికారులు, మంత్రుల మధ్య పోటీ ఉండాలి
- కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

**అమరావతి**

శాఖలు, అంశాలపై గంటల తరబడి రివ్యూలు చేయడం కాదు... రిజల్ట్స్ కావాలంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లను.. అధికారులను నిర్దేశించారు. రాష్ట్ర సచివాలయంలో 8వ జిల్లా కలెక్టర్ల సమావేశం సీఎం చంద్రబాబు అధ్యక్షతన ప్రారంభమైంది. గురువారం తొలిరోజు సమావేశంలో జిల్లా కలెక్టర్లకు... అధికారులకు వివిధ అంశాలపై ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. ప్రజా సేవకులుగా ఉందాం... ఈగోలు వద్దు అంటూ కలెక్టర్లకు సూచించారు. గత సమావేశంలో నిర్ణయాలపై యాక్షన్ టేకెన్ రిపోర్టులు ఇక - మిగతా3లో




## ఢిల్లీలో బ్రిక్స్ సదస్సు

- సర్వం సిద్ధమన్న ప్రధాని మోదీ
- ఈ వారాంతంలో ఢిల్లీ వేదికగా బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు
- సర్వం సిద్ధం అంటూ ప్రధాని నరేంద్ర మోదీ ట్వీట్
- హాజరుకానున్న రష్యా, చైనా అధ్యక్షులు పుతిన్, జిన్‌పింగ్
- రాజధానిలో 15,000 మంది పోలీసులతో కట్టుదిట్టమైన భద్రత
- భారత్‌కు ఇది నాలుగోసారి అధ్యక్ష బాధ్యత

# తెలుగు స్వరం

సామాన్యుడి గుండె చప్పుడు

## రాయల సీమ



అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా


## సింధూర అడగ్గానే... సాయి నీళ్ల కు బాబు కోటి..!!

....సత్యసాయి నీటికి కోటి...అడగానే ఆదుకున్న బాబు..!!

తక్షణం పెండింగ్ నిధులు మంజూరు చేయాలని లేఖ తెలిపిన...పల్లె సింధూర రెడ్డి

....పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక చొరవతో....తక్షణం రూ. 1కోటీ నిధులు మంజూరు

..... చంద్రబాబుకు ,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు,మంత్రి నారా లోకేష్ బాబు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే సింధూర రెడ్డి






# రియాక్టివ్ నుంచి ప్రో యాక్టివ్‌లోకి రండి..!!



....ఆలోచనలతో పాటు... అమలూ ఉండాలి.....వన్ స్టేట్-వన్ విజన్-వన్ టీమ్-వన్ మిషన్... అదే స్వర్ణాంధ్ర

....కరవు ప్రాంతాలకు నీళ్లిస్తేనే నాకు సంతృప్తి .....జిల్లాకు 25, నియోజకవర్గానికి 10-15 ప్రాధాన్యతాంశాలను గుర్తించాలి

....మభ్యపెట్టే విధంగా కాదు... వాస్తవ నివేదికలు కావాలి

....కలెక్టర్లు, అధికారులు, మంత్రుల మధ్య పోటీ ఉండాలి

....8వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

.....సాగునీటి రంగంలో విశేష కృషి చేసి వాటర్ మ్యాన్‌గా నిలిచిన సీఎం చంద్రబాబుకు కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో స్టాండింగ్ ఓవేషన్

**పుట్టపర్తి డెస్క్ (అమరావతి,)సెప్టెంబర్ 10 తెలుగు స్వరం.**

శాఖలు, అంశాలపై గంటల తరబడి రివ్యూలు చేయడం కాదు... రిజల్ట్స్ కావాలంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లను.. అధికారులను నిర్దేశించారు. రాష్ట్ర సచివాలయంలో 8వ జిల్లా కలెక్టర్ల సమావేశం సీఎం చంద్రబాబు అధ్యక్షతన ప్రారంభమైంది. గురువారం తొలిరోజు సమావేశంలో జిల్లా కలెక్టర్లకు... అధికారులకు వివిధ అంశాలపై ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. ప్రజా సేవకులుగా ఉందాం... ఈగోలు వద్దు అంటూ కలెక్టర్లకు సూచించారు. గత సమావేశంలో నిర్ణయాలపై యాక్షన్ టేకెన్ రిపోర్టులు ఇక నుంచి తప్పనిసరి కావాలన్నారు. ఓనర్షిప్ తీసుకోగలిగితేనే... లీడర్షిప్ ఇవ్వగలరంటూ అంటూ మంత్రులకు, అధికారులకు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."27 నెలల్లో అనేక వ్యవస్థాగత మార్పులు చేశాం. ఆ ఫలితాలు కనిపిస్తున్నాయి. 28 కొత్త పాలసీలతో అవకాశాలను అన్ లాక్ చేశాం. రియాక్టివ్ గవర్నెన్స్ నుంచి - మిగతా3లో








## నిర్లక్ష్యం లేని.....రెవెన్యూ సేవలు ప్రజలకు అందాలి..!!

భూ రీ సర్వే పురోగతి, మ్యుటేషన్ల వేగవంతం వాటిపై రెవెన్యూ సిబ్బందికి సూచనలు.

....గోరంట్ల తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన... జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

**గోరంట్ల,సెప్టెంబర్,10: తెలుగు స్వరం.**

శ్రీసత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ గోరంట్ల తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీ సందర్భంగా కార్యాలయంలోని పలు విభాగాలను పరిశీలించి, అనంతరం రెవెన్యూ సిబ్బంది మరియు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

**మ్యుటేషన్ల వేగవంతం:** ప్రజల నుండి వచ్చిన మ్యుటేషన్ అప్లికేషన్లను ఎట్టిపరిస్థితుల్లోనూ కాలయాపన చేయకుండా, నిర్దేశిత గడువు లోపు పారదర్శకంగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

**రీ-సర్వే పురోగతి:** మండలంలో జరుగుతున్న సమగ్ర భూ సర్వే పురోగతిపై ఆరా తీశారు. సర్వే ప్రక్రియలో సరిహద్దు వివాదాలు లేకుండా, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పక్కా ఆధారాలతో రికార్డులను సిద్ధం చేయాలని విఆర్ఓలు మరియు సర్వేయర్లకు సూచించారు. రెవెన్యూ సేవల పారదర్శకత: తహశీల్దార్ కార్యాలయానికి వచ్చే అర్జీదారుల (ప్రజల) సమస్యలను సానుభూతితో విని, పరిష్కరించాలని పిలుపునిచ్చారు. కార్యాలయ రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలని హెచ్చరించారు.

**సిబ్బంది హాజరు ఒ పనితీరు:**

మండల కార్యాలయ సిబ్బంది విధులకు సక్రమంగా హాజరుకావాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో గోరంట్ల తహశీల్దార్ మధు నాయక్, డిప్యూటీ తహశీల్దార్, ఆర్ఐలు, విఆర్ఓలు, మండల సర్వేయర్లు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.





## ప్రతిభకు అద్భుత వేదిక అనంత..!!

.... అనంతలో... నేషనల్ ఫుట్ బాల్ ఛాంపియన్ పోటీలు.

..... అనంతపురంలోని ఆర్ డి టి స్టేడియంలో ప్రారంభం.

... 15 రాష్ట్రాల జట్లు, 4 గ్రూపులుగా పోటీలకు రెడీ.




**అనంతపురం సెప్టెంబర్ 10 తెలుగు స్వరం.**

అనంతపురంలో డాక్టర్ తాలిమెరన్ ఆవో జూనియర్ గర్ల్స్ నేషనల్ ఫుట్బాల్ ఛాంపియన్ షిప్: యువ ప్రతిభకు అద్భుతమైన వేదిక డాక్టర్ తాలిమెరన్ ఆవో జూనియర్ గర్ల్స్ (అండర్-19) నేషనల్ ఫుట్బాల్ ఛాంపియన్ షిప్ భారతదేశంలోని అగ్రగామి ఫుట్బాల్ టోర్నమెంట్లలో ఒకటిగా నిలిచింది. ప్రసిద్ధ వైద్యుడు మరియు స్వతంత్ర భారతదేశపు మొదటి ఒలింపిక్ ఫుట్బాల్ కెప్టెన్ అయిన డాక్టర్ తాలిమెరన్ ఆవో గౌరవార్థం ఈ టోర్నమెంట్కు నామకరణం చేశారు. దేశవ్యాప్తంగా ఉన్న అత్యుత్తమ యువ మహిళా ఫుట్బాల్ క్రీడాకారుల ప్రతిభను వెలికితీసి, వారిని ప్రోత్సహించడంలో ఈ ఛాంపియన్ షిప్ కీలక పాత్ర పోషిస్తోంది.ఆంధ్రప్రదేశ్ ఫుట్బాల్ అసోసియేషన్ ఈ ప్రతిష్టాత్మక జాతీయ టోర్నమెంట్ టైర్-1 మ్యాచ్లను అనంతపురంలోని ప్రసిద్ధ రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ స్పోర్ట్స్ కాంప్లెక్స్లో ఎంతో గర్వంగా నిర్వహిస్తోంది. సెప్టెంబర్ 10 నుండి సెప్టెంబర్ 25 వరకు జరిగే ఈ ఛాంపియన్ షిప్ లో జాతీయ టైటిల్ కోసం 15 రాష్ట్ర - మిగతా3లో

# బంగాళాఖాతంలో అల్పపీడనం



-మొదటిపేజీ తరువాయి
అధికారులు వెల్లడించారు. ఈ మేరకు తీర ప్రాంత ప్రజలను, మత్స్యకారులను అధికారులు అప్రమత్తం చేశారు.

**ఉత్తరాంధ్రకు వర్ష సూచన**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం క్రమంగా బలపడుతోంది. దీని ఫలితంగా ఉత్తరాంధ్ర ప్రాంతంలోని జిల్లాల్లో రానున్న కొద్ది రోజుల పాటు వాతావరణం చల్లబడనుంది. పలుచోట్ల ఆకాశం మేఘావృతమై ఉంటుందని వాతావరణ శాఖ తెలిపింది. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తు నిర్వహణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. కొన్నిచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు పడే అవకాశం ఉందన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

**గంటకు 60 కి.మీ వేగంతో గాలులు**

తీర ప్రాంతాల్లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో, గరిష్టంగా 60 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీచే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. బలమైన గాలుల కారణంగా తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సముద్ర తీరానికి వెళ్లొద్దని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

**మత్స్యకారులకు 48 గంటల హైఅలర్ట్**

సముద్రం అల్లకల్లోలంగా మారిన నేపథ్యంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మత్స్యకారులకు అత్యవసర హెచ్చరికలు జారీ చేసింది. రానున్న 48 గంటల పాటు ఎవరూ చేపల వేటకు సముద్రంలోకి వెళ్లరాదని ఆదేశాలు ఇచ్చింది. సముద్రంలో అలల ఉద్ధృతి ఎక్కువగా ఉన్నందున చిన్న పడవలు, మరబోట్లు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. ఇప్పటికే వేటకు వెళ్లిన మత్స్యకారులు వెంటనే సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని సమాచార వ్యవస్థల ద్వారా సందేశాలు పంపుతున్నారు. తాజా వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్ర విపత్తు నిర్వహణ శాఖ ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తోంది. ఉత్తరాంధ్ర జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ, పోలీసు, మత్స్య శాఖల అధికారులను అప్రమత్తం చేసింది. విపత్తు నిర్వహణ సంస్థ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు వాతావరణ మార్పులను పర్యవేక్షిస్తోంది.

**అనకాపల్లి జిల్లాలో దంచికొట్టిన వాన**

అల్పపీడన ప్రభావంతో అనకాపల్లి జిల్లాలో వరుణుడు ప్రతాపం చూపాడు. జిల్లాలోని పాయకరావుపేట, నక్కపల్లి తదితర ప్రాంతాల్లో గురువారం భారీ వర్షం కురిసింది. గత కొద్ది రోజులుగా వేసవి తాపంతో, ఉక్కపోతతో అల్లాడిపోతున్న స్థానిక ప్రజలను ఈ వర్షం పలకరించింది. వాన కారణంగా పలుచోట్ల ప్రధాన రహదారులు జలమయమయ్యాయి. వర్షపు నీరు రోడ్లపై నిలిచిపోవడంతో వాహనచోదకులు ఇబ్బందులు పడ్డారు.

# 9 లక్షల ఎకరాల ఫ్రీ హోల్డ్ భూములకు రిజిస్ట్రేషన్



-మొదటిపేజీ తరువాయి
ఇస్తున్నట్లు చెప్పారు. అయితే ఫ్రీహోల్డ్ భూముల్లో అక్రమాలు చోటుచేసుకున్నట్లు గుర్తించిన 4 లక్షల ఎకరాలపై పూర్తిస్థాయి విచారణ తర్వాత తగు నిర్ణయం తీసుకుంటామన్నారు. గత ప్రభుత్వం కక్షపూరితంగా 22--ఏ (నిషేధిత) జాబితాలో చేర్చిన 28 లక్షల ఎకరాలను ఇప్పటికే తొలగించామని తెలిపారు. 22--ఏ తొలగింపు ప్రక్రియను సులభతరం చేస్తూ జీవో నెం.444 జారీ చేశామని, దీని ద్వారా వచ్చిన 28,790 ఎకరాల దరఖాస్తుల్లో ఇప్పటికే 1,100 ఎకరాలను జాబితా నుంచి తొలగించామని, మిగిలిన వాటిపై కూడా త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. ఇకపై ఏదైనా ప్రైవేట్ భూమిని 22--ఏ జాబితాలో చేర్చాలంటే సంబంధిత అధికారే ఆ భూమి స్వభావాన్ని నిరూపించాల్సి ఉంటుందని, అందుకు స్పష్టమైన విధివిధానాలతో జీవో నెం.445 తెచ్చామని చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ భూములను నిషేధిత జాబితాలో పెడితే అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న వట్టిచెరుకూరు, శెట్టిపల్లి, పుల్లడిగుంట, కంగుంది, అవులపల్లి, గూటుపల్లి సహా కోనసీమ జిల్లాలోని నాలుగు ప్రాంతాల్లో వేలాది మందికి ఆస్తులపై హక్కులు పునరుద్ధరించామని చెప్పారు. కైకలూరు నియోజకవర్గంలోనూ స్థానిక ఎమ్మెల్యే చొరవతో నాలుగు గ్రామాల్లోని రెండు వేల ఎకరాలకు పైగా నిషేధిత జాబితా నుండి తొలగించినట్లు చెప్పారు. శాశ్వత పరిష్కారానికై 'మీ భూమి -- బ్లాక్‌చైన్ టెక్నాలజీ' ప్రాజెక్ట్ ను అమలు చేస్తున్నామని ప్రకటించారు. ఈ ప్రాజెక్ట్ ను విజయవంతం చేసేందుకు కలెక్టర్లు నిరంతరం ప్రాజెక్టు అమలు తీరును పర్యవేక్షించాలన్నారు. గత ప్రభుత్వంలో మాదిరి తప్పులకు ఆస్కారం లేకుండా రీ సర్వే 2.0ను సమర్ధవంతంగా చేస్తున్నామని, సర్వే శాఖ పట్ల ప్రజల్లో విశ్వాసం పెరగడం సంతోషకరమని, అయితే వందశాతం తప్పుల్లేకుండా రీ సర్వే చేయాలని మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశించారు.

# కుంభకోణాల చరిత్రలో చంద్రబాబు ఓ ఆణిముత్యం

-మొదటిపేజీ తరువాయి
ఉద్దేశించి) పుట్టుకొస్తున్నాయని పేర్కొన్నారు. డీఎస్సీ కుంభకోణంలో పై నుంచి కింది స్థాయి వరకు కుమ్మక్కయ్యారని, తప్పుడు సర్టిఫికెట్లతో ఉద్యోగాలు ఇచ్చేశారని వైయస్ జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. ఖమ్మం (తెలంగాణ)లో జరగని ఈవెంట్ల పేరుతో ఉద్యోగాలు ఇచ్చిన కేసును ఆధారాలతో సహా చూపించారని పేర్కొన్నారు. ఆ జూడో అసోషియేషన్ అధ్యక్షుడు చంద్రబాబు దగ్గరి బంధువు, టీడీపీ ఎంపీ భరత్ అని తెలిపారు. సాఫ్ట్‌బాల్ విషయంలోనూ ఇదే జరిగిందని, దాని అధ్యక్షుడు ఎమ్మెల్యే కూన రవి అని గుర్తు చేశారు. ఈ వ్యవహారాలకు సంబంధించిన ఆధారాల ఆధారంగా దొంగ సర్టిఫికెట్లను గుర్తించినట్లు స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొంటూ.. కుంభకోణం జరిగిందనడానికి ఇంతకంటే నిదర్శనం ఏంటని వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రశ్నించారు. డీఎస్సీ స్కామ్‌లో వాస్తవాలు బయటపడుతున్నా.. దాన్ని కప్పిపుచ్చేందుకు కూటమి ప్రభుత్వం పడరాని పాట్లు పడుతోందని వైయస్ఆర్‌సీపీ అధినేత, మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి స్పోర్ట్స్ కోటాలో అర్హతలు లేని వారికి ఉద్యోగాలు ఇచ్చారని, ఏడుసార్లు



వెరిఫికేషన్ చేసిన తర్వాతే నియామకాలు చేపట్టామని అధికారుల ద్వారా చెప్పిస్తూ ఇప్పుడు కవర్‌అప్ చేసుకునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఏ పరీక్ష రాయకుండానే విశాఖపట్నంకు చెందిన యోగేశ్వరరావుకు స్పోర్ట్స్ కోటాలో ఎస్‌జీటీ ఉద్యోగం ఇచ్చారని ఆరోపించారు. ఆయనతో పాటు ఆయన సోదరికి కూడా ఉద్యోగం ఇచ్చారని, కుటుంబం మొత్తానికీ 'ఫ్యామిలీ ప్యాకేజీ'లా పోస్టులు కట్టబెట్టారని విమర్శించారు. ఈ వ్యవహారంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) కీలకంగా వ్యవహరించిందన్నారు. యోగేశ్వరరావు, మోహినీదేవి పేర్లు తాము నిర్వహించిన ఈవెంట్‌లో లేవని తెలంగాణ ఖోఖో అసోసియేషన్ స్పష్టం చేసిందని వైయస్ జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. అయినప్పటికీ వారు పోటీల్లో పాల్గొన్నట్లు చూపించి ఉద్యోగాలు ఇచ్చారని ఆరోపించారు. ప్రగడ కల్యాణి విషయంలోనూ ఇదే తరహా వ్యవహారం జరిగిందన్నారు. ఆమె కబడ్డీ పోటీలో పాల్గొన్నట్లు పేర్కొన్నప్పటికీ.. 2003లో నాగార్జున యూనివర్సిటీలో సౌత్ జోన్ కబడ్డీ పోటీలు జరిగాయని, కాబట్టి ఆమె సమర్పించింది నకిలీ సర్టిఫికెట్‌గా తేలిందని ఆయన చెప్పారు. ఈడిగ ప్రభాకర్ వ్యవహారాన్ని కూడా వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రస్తావించారు. ఆయన టెట్‌కు క్వాలిఫై కాలేదని, కనీస విద్యార్హత కూడా లేదని డీఈవో స్వయంగా వెల్లడించారని తెలిపారు. అయినా ఉద్యోగం ఎలా వచ్చిందని ప్రశ్నించారు.

# రెబల్స్ డేంజర్ బెల్స్

**తిరుపతి :** ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల వేడి క్రమంగా పెరుగుతోంది. ఈ ఎన్నికలను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అత్యంత కీలకంగా చూస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో ఎదురైన పరాజయం తర్వాత గ్రామీణ, పట్టణ స్థాయిలో తమ పార్టీకి ఎంతమేర బలం ఉందో నిరూపించుకునేందుకు ఈ ఎన్నికలను ఒక అవకాశంగా భావిస్తున్నట్లు తెలుస్తోంది. గతంతో పోలిస్తే కేడర్‌లో ఉత్సాహం పెరిగిందని, ప్రజల్లో కూడా తమకు అనుకూల పరిస్థితులు ఏర్పడుతున్నాయని వైసీపీ నాయకత్వం అంచనా వేస్తున్నట్లు సమాచారం.పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నియోజకవర్గాల ఇన్‌చార్జిలతో ఇప్పటికే ఎన్నికల సన్నద్ధతపై దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా స్థానిక ఎన్నికల్లో ఎక్కడా పోటీ లేకుండా ఏకగ్రీవంగా స్థానాలు వదిలేయకూడదనే సంకేతాలను పార్టీ శ్రేణులకు ఇస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రతి ప్రాంతంలో అభ్యర్థులను సిద్ధం చేసి, క్షేత్రస్థాయిలో పార్టీ ఉనికిని బలంగా చూపించాలని సూచిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న అసంతృప్తిని తమకు అనుకూలంగా మార్చుకోవాలని వైసీపీ భావిస్తోంది.మరోవైపు అధికార కూటమిలోని తెలుగుదేశం పార్టీ , జనసేన పార్టీ , భారతీయ జనతా పార్టీ మధ్య స్థానిక సంస్థల సీట్ల పంపకం అంత సులభంగా ఉండకపోవచ్చని వైసీపీ అంచనా వేస్తోంది. అసెంబ్లీ ఎన్నికల మాదిరిగా స్థానిక స్థాయిలో కూడా మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు ఒకే నిర్ణయంతో పనిచేస్తారా అనే సందేహాలు ఉన్నాయని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. స్థానిక రాజకీయాల్లో వ్యక్తిగత బలం, వర్గ సమీకరణాలు ఎక్కువగా ప్రభావం చూపుతాయి. దీంతో టికెట్ దక్కని ఆశావహులు స్వతంత్రంగా లేదా రెబల్ అభ్యర్థులుగా బరిలోకి దిగే అవకాశముందని వైసీపీ లెక్కలు వేస్తోంది.అయితే ఈ అంచనాలన్నింటికంటే ముఖ్యంగా జగన్ ప్రచారం కీలకమవుతుందని పార్టీ నేతలు భావిస్తున్నట్లు తెలుస్తోంది. మున్సిపల్ చైర్‌పర్సన్ పదవులు, మేయర్ స్థానాలు, జెడ్పీ పీఠాలు వంటి పదవులు స్థానిక రాజకీయాల్లో గణనీయమైన ప్రభావం చూపుతాయి. జిల్లా కేంద్రాలు, ప్రధాన నగరాల్లో వచ్చే ఫలితాలు భవిష్యత్ రాజకీయ సమీకరణాలపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉంది. అందుకే జగన్ కనీసం కీలక జిల్లాలు, ముఖ్యమైన ప్రాంతాల్లో సభలు నిర్వహిస్తే పార్టీకి ఊపు వస్తుందని నాయకులు అభిప్రాయపడుతున్నట్లు సమాచారం2021లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో జగన్ ప్రచారానికి దూరంగా ఉన్నారు. అయితే అప్పటికి వైసీపీ అధికారంలో ఉండటం, ప్రభుత్వ యంత్రాంగం మరియు రాజకీయ పరిస్థితులు తమకు అనుకూలంగా ఉండటం వంటి అంశాలు పార్టీకి కలిసివచ్చాయి. ఇప్పుడు పరిస్థితి భిన్నంగా ఉండటంతో నాయకత్వం మరింత చురుగ్గా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి.కూటమి ప్రభుత్వంపై జగన్ చేసే విమర్శలు, స్థానిక సమస్యలపై ఆయన ప్రసంగాలు ప్రజల్లోకి తీసుకెళ్లగలిగితే పార్టీకి అదనపు ప్రయోజనం కలుగుతుందని వైసీపీ నేతలు ఆశిస్తున్నారు. అయితే ఆయన రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం చేస్తారా, లేక ఎంపిక చేసిన ప్రాంతాలకే పరిమితమవుతారా అనేది ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. స్థానిక ఎన్నికల షెడ్యూల్, రాజకీయ పరిస్థితులను బట్టి జగన్ ప్రచారంపై తుది నిర్ణయం వెలువడే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది.

## శ్రీ సత్యసాయి జిల్లాలో అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి

పెనుకొండ తహసీల్దార్‌కు సీపీఎం వినతి



**పెనుకొండ సెప్టెంబర్ 10 తెలుగు స్వరం:** ఎల్‌నినో ప్రభావంతో జిల్లాలో వర్షాభావ పరిస్థితులు నెలకొని పంటలు ఎండిపోతున్నాయని, రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని సీపీఎం నాయకులు బాబావలి, నాగరాజు పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పెనుకొండ తహసీల్దార్ స్వాతికి వినతిపత్రం అందజేశారు. వర్షాలు లేక పంటలు ఎండిపోవడంతో రైతులకు పెట్టుబడులు కూడా తిరిగి రాక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. పశువులకు మేత, నీరు అందక రైతులు వాటిని తక్కువ ధరలకు విక్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. వర్షాభావ పరిస్థితులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. శ్రీ సత్యసాయి జిల్లాలో పెనుకొండతో పాటు 32 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని కోరారు. నీటి వసతి ఉన్న రైతులకు అవసరమైన మేర గడ్డి విత్తనాలు సరఫరా చేయాలని, అన్ని రకాల పంట రుణాలను మాఫీ చేయాలని, అన్ని పంటలకు ఉచిత బీమా అమలు చేయాలని డిమాండ్ చేశారు. పశుగ్రాస కేంద్రాలను ఏర్పాటు చేసి పశువులకు నీటి తొట్టెలు, గడ్డి అందుబాటులో ఉంచాలని కోరారు. పెరిగిన నిత్యావసర ధరలను తగ్గించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు హబీబ్, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ ట్రస్ట్ వారిచే గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం.





**పుట్టపర్తి డస్క్: సెప్టెంబర్ 10 తెలుగు స్వరం.** గర్భిణీ స్త్రీలకు మంచి పౌష్టిక ఆహారం తీసుకున్నట్లయితే తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని సదుద్దేశంతో ఫ్రెండ్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందజేశారు. తలుపుల మండల కేంద్రం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతినెలా మాదిరిగానే ఫ్రెండ్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తలుపుల ఎంపియుపి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు వీర రాఘవ రెడ్డి హాజరై వారు మాట్లాడుతూ వైద్య పరీక్షల నిమిత్తం వచ్చిన గర్భిణీ స్త్రీలకు మధ్యాహ్న సమయంలో పౌష్టికాహారం అందించడం ఫ్రెండ్స్ ట్రస్ట్ చేస్తున్న చాలా గొప్ప కార్యక్రమమని తెలియపరిచారు అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ముఖ్యఅతిథికి ఫ్రెండ్స్ ట్రస్ట్ ఫౌండర్ మన్సూర్ దేవుని ప్రతిమ చిత్రపటాన్ని అందించడం జరిగినది. ఈరోజు గర్భిణీ స్త్రీలకు మరియు వైద్య సిబ్బందికి కలిపి సుమారుగా నూరు మందికి పౌష్టికాహారాన్ని అందించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆశ్రిత హోమియోపతి డాక్టర్ లక్ష్మీనరసయ్య వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాణివీధిలో సమస్యలను పరిష్కరించండిజనసేనపార్టీ వినతి..



**పుట్టపర్తి డస్క్: సెప్టెంబర్ 10 తెలుగు స్వరం,** కదిరి పట్టణంలోని జనసేన నాయకులు వాణివీధి లో సందర్శించిన చేశారు .ఆ వీధిలో స్థానిక ప్రజలు పలు సమస్యలను జనసేన నాయకులదృష్టికి తీసుకొచ్చారని, వాటి పరిష్కరంలో భాగంగా జనసేనపార్టీ పట్టణ అధ్యక్షులు చలపతి ఆధ్వర్యంలో జనసేనపార్టీ నాయకులు కదిరి మున్సిపల్ కమిషనర్ ను కలిసి వాణివీధిలో వీధిలైట్లు, కాలువలు క్లీనింగ్ అలాగే గతంలో మంచినీటి కొళాయినిమూసివేసినందువలన దానిని మళ్లీ పునరుద్ధరించాలని వినతి పత్రాన్ని ఇచ్చారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ స్పందిస్తూ మా సిబ్బందిని పంపి మీరు చెప్పిన సమస్యలు తీరుస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంజిబాబు, రవికుమార్, ఇర్ఫాన్, రవీంద్ర నాయక్, గంగరాజు, సుదర్శన్, చక్రధర్ బాబు,ముని గోపాల్, సరస్వతి,అశోక్ కుమార్, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్య విగ్రహ నిర్మాణానికి రూ.2 లక్షల విరాళం అందజేసిన టీడీపీ నేత నిమ్మల శ్రీధర్



**గోరంట్ల సెప్టెంబర్ 10 తెలుగు స్వరం:** పట్టణంలోని ఎస్సీ హాస్టల్ సమీపంలోని ప్రధాన రహదారిపై ఆలిండియా ఎరుకల ఏకలవ్య సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న ఏకలవ్య విగ్రహ నిర్మాణానికి టీడీపీ నేత నిమ్మల శ్రీధర్ దంపతులు రూ.2 లక్షల విరాళం అందజేశారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు వెనుకబడిన వర్గాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించేందుకు ఈ విరాళం ఇచ్చినట్లు నిమ్మల శ్రీధర్ తెలిపారు. విరాళం అందజేసిన నిమ్మల శ్రీధర్ దంపతులను సంఘం సభ్యులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఏకలవ్య విగ్రహ నిర్మాణానికి సహకరించినందుకు దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాలకు దాతలు ముందుకు రావాలని సంఘం ప్రతినిధులు కోరారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేవరకొండ ఉమాశంకర్, జిల్లా అధ్యక్షుడు పి. వెంకటాచలపతి, జిల్లా ఉపాధ్యక్షుడు గంగాధర్, టౌన్ అధ్యక్షుడు సాకే నరసింహప్ప, టౌన్ ఉపాధ్యక్షుడు కుళ్లాయప్ప, మండల ఉపాధ్యక్షుడు రమణప్ప, పెద్ద గంగప్ప తదితరులు పాల్గొన్నారు.

## సింధూర అడగ్గానే... సాయి నీళ్ల కు బాబు కోటి..!!

**పుట్టపర్తి సెప్టెంబర్ 10 తెలుగు స్వరం.** పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలకు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా కూటమి ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక చొరవతో సత్యసాయి త్రాగునీటి ప్రాజెక్టుకు రూ.1 కోటి నిధులు ప్రభుత్వం మంజూరు చేసింది. నియోజకవర్గంలోని ప్రజలకు సురక్షితమైన, నిరంతర తాగునీటి సరఫరా అందించేందుకు సత్యసాయి త్రాగునీటి ప్రాజెక్టు ఎంతో కీలకమని ఎమ్మెల్యే సింధూర రెడ్డి పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ,మంత్రి నారా లోకేష్ బాబు దృష్టికి తీసుకెళ్లగా,వారు వెంటనే స్పందించి తక్షణం ఈ ప్రాజెక్టుకు రూ.1 కోటి నిధులను మంజూరు చేయడం పట్ల ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కూటమి ప్రభుత్వానికి , సీఎం,డిప్యూటీ సీఎం,నారా లోకేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ప్రజల తాగునీటి అవసరాలను తీర్చేందుకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఎంఎల్ఏ పల్లె సింధూర అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధులను తీసుకువచ్చి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే సింధూర రెడ్డి తెలిపారు.సత్యసాయి త్రాగునీటి ప్రాజెక్టుకు నిధులు మంజూరు చేయడంపై నియోజకవర్గ ప్రజలు, సత్యసాయి త్రాగునీటి ప్రాజెక్టు కార్మికులు హర్షం వ్యక్తం చేస్తూ, ఎమ్మెల్యే సింధూర రెడ్డికి మరియు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ,ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతిభకు అద్భుత వేదిక అనంత..!!

-మొదటిపేజీ తరువాయి







జట్లు నాలుగు గ్రూపులుగా విడిపోయి హోరాహోరీగా పోటీపడుతున్నాయి: గ్రూప్ ఏ : మణిపూర్, ఛత్తీస్గఢ్, ఉత్తరప్రదేశ్, కేరళ, గ్రూప్ బి : పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర, ఒడిశా, రాజస్థాన్, గ్రూప్ సి ఢిల్లీ, గుజరాత్, బీహార్, జార్ఖండ్, గ్రూప్ డి : తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక

**మ్యాన్ మ్యాచ్ అప్డేట్స్:**

ఛత్తీస్గఢ్ వర్సెస్ మణిపూర్ (0–5): డిఫెండింగ్ ఛాంపియన్ మణిపూర్ ఉదయం జరిగిన మ్యాచ్లో ఆధిపత్యం చెలాయించి ఛత్తీస్ గఢ్పై 5–0 తో ఘన విజయం సాధించింది. ఉత్తరప్రదేశ్ వర్సెస్ కేరళ (0–6): మధ్యాహ్నం జరిగిన మ్యాచ్లో కేరళ జట్టు అత్యుత్తమ ఫినిషింగ్, వ్యూహాత్మక ఆటతీరుతో విరుచుకుపడి ఉత్తరప్రదేశ్పై 6–0 తో తిరుగులేని విజయాన్ని నమోదు చేసింది.ఈ ప్రతిష్టాత్మక జాతీయ చాంపియన్ షిప్ను ఆంధ్రప్రదేశకు తీసుకురావడంలో అధ్యక్షుడు శ్రీ కోటగిరి శ్రీధర్ చూపిన దృష్టి, చొరవ మరియు ఫుట్బాల్ పట్ల ఆయనకున్న అపారమైన అభిరుచి ఎంతగానో ఉపయోగపడ్డాయి. అలాగే ్రూఖీూ కార్యదర్శి శ్రీ డానియల్ ప్రదీప్ సమన్వయం, అనంతపురం జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు దాదా కలందర్ స్థానిక కష్టపడే తత్వంతో ఈ ఈవెంట్ ప్రారంభం ఎంతో సునాయాసంగా జరిగింది.స్థానిక జిల్లా యంత్రాంగం, పోలీస్ శాఖ, వైద్య సేవలు మరియు =ఱ స్పోర్ట్స్ అందించిన ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాల మద్దతుతో డాక్టర్ తాలిమెరన్ ఆవో జూనియర్ గర్ల్స్ ఛాంపియన్షిప్ అత్యంత అద్భుతంగా ప్రారంభమైంది. ఇది భారతదేశపు తదుపరి తరం మహిళా ఫుట్బాల్ క్రీడాకారులకు ఒక గొప్ప వేదికను అందిస్తోంది.

## ఆడిటర్ చంద్ర తల్లి సుజాతమ్మ మృతికి నివాళు లర్పించిన వెంకటేశ్వరరావు



**పెనుకొండ సెప్టెంబర్ 10 తెలుగు స్వరం:** పట్టణంలోని తోటగిరి వీధికి చెందిన ఆడిటర్ చంద్ర తల్లి సుజాతమ్మ మృతి చెందారు. ఆమె మృతి విషయం తెలుసుకున్న పెనుకొండ నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకులు వెంకటేశ్వరరావు గురువారం ఆమె నివాసానికి వెళ్లి భౌతికాయాన్ని సందర్శించారు. పూలమాల వేసి నివాళు లర్పించి, మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సుజాతమ్మ మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ విషాద సమయంలో వారికి మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో పెనుకొండ టీడీపీ అర్బన్ కన్వీనర్ శ్రీరాములు, త్రివేంద్ర నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య పై ముందస్తు జాగ్రత్తలు తీసుకోండి

**-- ఎంపీడీఓ కు ప్రజాసంఘాలు వినతి**



**సోమందేపల్లి, సెప్టెంబర్ 10 తెలుగు స్వరం:** సోమందేపల్లి మేజర్ పంచాయతీ పరిధిలో త్రాగునీటి సమస్య రాకుండా ముందస్తు ప్రణాళికల ద్వారా చర్యలు తీసుకోవాలని సీపీఎం, ప్రజా సంఘాల నాయకులు ఎంపీడీఓ వెంకటలక్ష్మమ్మ కు వినతి పత్రం అందజేశారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యుడు పెద్దన్న మాట్లాడుతూ మేజర్ పంచాయతీ పరిధిలో త్రాగునీటి సమస్య భవిష్యత్తులో తీవ్ర రూపం దాల్చనుందన్నారు. మేజర్ పంచాయతీ పరిధిలో సుమారు 23 నీటి బోర్లు ఉన్నాయి. ఇందులో సుమారు 17 బోర్లు సక్రమంగా ఉన్నప్పటికీ మిగిలిన ఆరు బోర్లు హెచ్చు తగ్గులుగా పనిచేస్తున్నాయి. బాలాజీ నగర్, వినాయక్ నగర్ , షిరిడి నగర్, సప్తగిరి కాలనీ , ద్వారకామాయి నగర్ , పాతూరు, గాంధీ నగర్ ఏరియాలో 10 నుండి 15 రోజులకొకసారి నీటి సరఫరా చేస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం ప్రకృతి వైపరీత్యం వల్ల వర్షాభావ పరిస్థితులు తోడై ఎండల తీవ్రత పెరుగుతున్నది. భూగర్భ జలాలు తగ్గే రాబోవు కాలంలో త్రాగునీటి తీవ్రత ఎద్దడి పెరిగే అవకాశం ఉందన్నారు. అలాంటి పరిస్థితులు రాకుండా త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం ముందుగా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మాబు, కమిటీ సభ్యులు హనుమయ్య, కొండా వెంకటేశులు, నాగభూషణ, చేనేత కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రియాక్టివ్ నుంచి ప్రో యాక్టివ్‌లోకి రండి..!!

-మొదటిపేజీ తరువాయి

ప్రో యాక్టీవ్ గవర్నెన్స్‌కు వెళ్లాలి. ఫైల్ పెండింగ్ అంటే అభివృద్ధి పెండింగే. ఫిర్యాదు పెండింగ్ అంటే ప్రజలకు న్యాయం పెండింగ్. విజన్ ఉన్నా.. దాన్ని అమలు చేయకుంటే... అవి నెరవేరని ఆశలుగానే మిగిలిపోతాయి. ఇప్పుడు కాలం మారింది... పనిచేస్తేనే సరిపోదు.. ఫేక్ ప్రచారాలకు కౌంటర్ కూడా ఇవ్వాలి. ఫేక్ ప్రచారం చేస్తుంటే లీడ్ తీసుకుని రియాక్ట్ అవ్వాలి. ప్రభుత్వాన్ని మభ్యపెట్టే నివేదికలు వద్దు...వాస్తవాలు చెప్పాలి. రెండు రోజుల కలెక్టర్ల కాన్ఫరెన్స్ మొత్తంగా 12 గంటలు జరుగుతుంది... ఇది చాలా కీలకం. సమస్యను దాచిపెడితే పెద్దది అవుతుంది... ఓపెన్‌గా చర్చిస్తే పరిష్కారం లభిస్తుంది. సాధారణ పరిపాలన కాదు... ప్రజలు మెచ్చే సుపరిపాలన కావాలి. శాఖలు పోటీ పడాలి. జిల్లాలు పోటీ పడాలి. సెక్రటరీలు పోటీ పడాలి, కలెక్టర్లు పోటీ పడాలి. బెస్ట్ ప్రాక్టీసెస్ షేర్ చేసుకుందాం...బెస్ట్ పాలసీలు అమలు చేద్దాం. వన్ స్టేట్–వన్ విజన్–వన్ టీమ్–వన్ మిషన్... అదే స్వర్ణాంధ్ర."అని ముఖ్యమంత్రి అన్నారు.

**టీమ్ సక్సెస్‌తోనే అభివృద్ధి**

"ఈసారి లీడర్షిప్ అంశంపై కలెక్టర్ల సదస్సులో ప్రత్యేకంగా చర్చించాలి. కొన్ని చోట్ల లీడర్షిప్ లోపం ఉంది. ఉద్యోగుల సామర్థ్యం పెంపు కోసం వివిధ కోర్సులు కూడా నిర్వహిస్తున్నాం. ఇప్పటి వరకూ 1.50 కోట్ల కోర్సులను సామర్థ్యాలను పెంచేందుకు నిర్వహించాం.

**అవకాశాలను అన్ లాక్ చేయండి... అభివృద్ధి సాధించండి**

"మనకు ఉన్న అవకాశాలను అన్‌లాక్ చేయగలిగాం. ప్రతి శాఖలోనూ సంస్కరణలు తీసుకువచ్చాం. ప్రతి జిల్లాలోనూ 25 టాప్ ప్రాజెక్టులను గుర్తించాలి... నియోజకవర్గానికి 10–15 ప్రాజెక్టులను ప్రాధాన్యతగా గుర్తించి అభివృద్ధి చేయాలి. జిల్లాల్లో గ్రోత్ ఇంజన్లను గుర్తించి దానికి అనుగుణంగా సంపద, ఆదాయాన్ని పెంచేలా చర్యలు చేపట్టాలి. కోనసీమ కొబ్బరికి, వరికి ఫేమస్ కానీ ఇప్పుడు ఆదాయంలో వెనుకపడింది. నూతన ఆదాయ మార్గాల్ని అన్వేషించాలి. కొత్త అవకాశాలను అందిపుచ్చుకుని ఏలూరు జిల్లా ఇప్పుడు అత్యుత్తమ జిల్లాగా మారింది.

**నెలవారీ నివేదికలతో అభివృద్ధి ప్రయాణం**

"ప్రతి నెలా ఆర్థిక నివేదికను విడుదల చేసి ఎప్పటికప్పుడు లక్ష్యాలను బేరీజు వేసుకుంటున్నాం. ప్రతి మూడు నెలలకూ జీఎస్డీపీని కూడా లెక్కించి ప్రగతిలో ఎక్కడ ఉన్నామో చూస్తున్నాం. 2022–23 బేస్ ఇయర్ గా ప్రస్తుత ధరలకు అనుగుణంగా 13.44 శాతం వృద్ధి రేటు నమోదైంది. తయారీ రంగంలోనూ అభివృద్ధి నమోదు అయ్యింది. జీఎస్టీ వసూళ్లు కూడా గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది రూ.25,450 కోట్ల మేర పెరిగాయి. రెవెన్యూ శాఖలో సంస్కరణల్ని అమలు చేస్తున్నాం. 120 ఏళ్ల నాటి భూ సమస్యల్ని కూడా పరిష్కరిస్తున్నాం. 1908 నుంచి అమలాపురంలో గ్రౌండ్ రెంట్ భూముల విషయంలో నిర్ణయం తీసుకుని 1,416 మందికి పట్టాలు ఇచ్చాం. 2027 నాటికి భూ వివాదాలు లేని రాష్ట్రంగా ఏపీని తయారు చేసే బాధ్యత మనందరిది. పాలన అంటే గుడ్డిగా పనిచేయటం కాదు. వినూత్న ఆలోచనలు చేయాలన్నారు.

**ఇద్దరు మహిళా అధికారులకు సీఎం ప్రశంసలు**

"కొందరు వ్యక్తులు ఫేక్ ప్రచారంతో సమస్యలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. వేగంగా స్పందిస్తే దానికి కౌంటర్ ఇచ్చేందుకు అవకాశం ఉంటుంది. సరైన సమయంలో స్పందించకపోతే ఆ శిక్ష ప్రభుత్వానికి పడుతుంది. కొందరు రాజకీయాలు చేస్తూ తప్పు దోవ పట్టించే ప్రయత్నం జరుగుతోంది. డీఎస్సీ–2025లో ఎక్కడా తప్పు జరగలేదు. స్పోర్ట్స్ కోటాలో నిబంధనల ప్రకారమే ఉద్యోగాలిచ్చాం. కానీ కొందరు అదే పనిగా ప్రభుత్వంపై బురద జల్లుతున్నారు. దీనిపై ఇద్దరు మహిళా అధికారులు చక్కగా స్పందించి కౌంటర్ ఇచ్చారు...

**సీఈఓ టు వాటర్ మ్యాన్**

ఎకనమిక్ టైమ్స్ లో వచ్చిన వాటర్ మ్యాన్ ఆర్టికల్ గురించి కలెక్టర్ల కాన్ఫరెన్సులో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రస్తావించారు. సాగునీటి రంగంలో సీఎం చంద్రబాబు చేస్తున్న కృషిని అభినందిస్తూ కలెక్టర్ల కాన్ఫరెన్సులో స్టాండింగ్ ఓవేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ..."నీటి వనరుల రంగంలో సీఎం చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రం సాధించిన విజయాలను దేశం గుర్తించింది. వెలిగొండ, పోలవరం ఎడమ కాలువల ద్వారా నీటి విడుదల గురించి వివిధ రాష్ట్రాల్లో చర్చ జరుగుతోంది. ఈ నిశ్శబ్ద పురోగతి వెనుక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉన్నారు. మొదటి కలెక్టర్ల కాన్ఫరెన్సులోనే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు నీళ్లు ఇవ్వాలని దిశానిర్దేశం చేశారు. అందుకే హంద్రీనీవా, వెలిగొండ, పోలవరం ఎడమ కాలువ ద్వారా నీళ్లు ఇవ్వగలిగాం. ఉమ్మడి రాష్ట్రంలో ఇజ్రాయెల్ నుంచి డ్రిప్ టెక్నాలజీని తీసుకువచ్చి రాష్ట్రంలో అమలు చేశాం. గతంలో రూ.16 మీటరు డ్రిప్ పైప్ ఖరీదు. ఇప్పుడు 30 ఏళ్ల ద్రవ్యోల్బణం తర్వాత రూ.1.60 పైసలకే దొరుకుతోంది. రాయలసీమ జిల్లాల్లో డ్రిప్ ద్వారా చేసిన సాగు, సృష్టించిన సంపదే దీనికి ఉదాహరణ. పట్టిసీమ ప్రాజెక్టును కొందరు వ్యతిరేకించారు. కానీ ఆదే ప్రాజెక్టు నుంచి ఇప్పటి వరకూ 500 టీఎంసీల నీటిని తరలించగలిగాం అని అన్నారు

కలెక్టర్ల కాన్ఫరెన్సులో మంత్రులు, సీఎస్ సాయి ప్రసాద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, కలెక్టర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## స్మశానంలో నీటి సమస్య పరిష్కారం



**సోమందేపల్లి సెప్టెంబర్ 10 తెలుగు స్వరం:** మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో స్మశానంలో నీటి సమస్యను పరిష్కరించింతలు టీడీపీ నాయకులు ఇర్ఫాన్ తెలిపారు. మంత్రి సవితమ్మ ఆదేశాలు మేరకు గ్రామ పంచాయతీ కార్యదర్శి అరుణ ఆధ్వర్యంలో చేతి పంపు మరమ్మతులు చేయించినట్లు ఇర్ఫాన్ తెలిపారు.

## ఏడు మంది ట్రాన్స్‌జెండర్ లపై కేసులు నమోదు

**-- బలవంతపు వసూళ్లు, బెదిరింపులు చేస్తే చర్యలు తప్పవు**

**-- ఎస్ఐ సుధాకర్ యాదవ్**



**సోమందేపల్లి, సెప్టెంబర్ 10 తెలుగు స్వరం:** బలవంతపు వసూళ్లు, బెదిరింపులు చేస్తే చట్టపరంగా చర్యలు తప్పవని ఎస్ఐ సుధాకర్ యాదవ్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రజల ఫిర్యాదుల మేరకు గత రెండు రోజుల క్రితం కొంతమంది వ్యక్తులు ప్రజలను గుంపుగా చుట్టుముట్టి డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేయడం, డబ్బులు ఇవ్వక పోతే తమ దుస్తులు తొలగించి అవమానకరంగా ప్రవర్తిస్తామని బెదిరించడం, కొంతమంది వ్యక్తుల వద్ద నుంచి డబ్బులు తీసుకోవడం, బహిరంగ ప్రదేశంలో అసభ్యకరంగా ప్రవర్తించడం వంటి ఆరోపణలు వెలుగులోకి వచ్చాయన్నారు. ఈ సంఘటనలకు సంబంధించి అందుబాటులో ఉన్న సిసిటీవి ఫుటేజీ, ఫోటోలు మరియు ఇతర ఆధారాలను సేకరించామన్నారు. దీంతో ఏడు మంది హిజ్రాలు /ట్రాన్స్‌జెండర్ వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. సదరు వ్యక్తులపై చట్టపరమైన కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్న సమయంలో 9 వ తేదీ రాత్రి కేసులోని ముద్దాయిలతో సహా సుమారు 15 మంది వ్యక్తులు పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకుని పోలీసుల విధులకు ఆటంకం కలిగించి, పెట్రోల్ సీసాలతో ఆత్మహత్య చేసుకుంటామని బెదిరింపులకు పాల్పడ్డారన్నారు. నేడు వినాయక మండపాల నిర్వాహకులతో సమావేశం వినాయక చవితి పండుగ సందర్భంగా శుక్రవారం రెండు గంటలకు స్థానిక పోలీస్ స్టేషన్ లో మండల వ్యాప్తంగా వినాయక మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ సుధాకర్ యాదవ్ తెలిపారు.

## కంది పంటలను పరిశీలించిన రైతు సంఘం నాయకులు

**-- కరువు జిల్లాగా ప్రకటించాలని డిమాండ్**



**సోమందేపల్లి సెప్టెంబర్ 10 తెలుగు స్వరం:** ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు కారణంగా ఖరీఫ్ సీజన్ లో పంటలు సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి హరి పేర్కొన్నారు. గురువారం మండలంలోని మాగే చెరువు, చల్లాపల్లి తదితర ప్రాంతాల లోని రైతులు సాగుచేసిన కంది పంటలను పరిశీలించారు. ఆయా గ్రామాలలోని రైతులు అనేక సమస్యలను రైతు సంఘ నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు ఎకరాకు దుక్కి చేయడానికి విత్తనం, కలుపు పెరగడం తదితర ఖర్చులతో కలిపి 20 వేల రూపాయల వరకు రైతులు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం పూత పిందె దశలో ఉన్నా కూడా వర్షాలు రాక చెట్లు ఎండిపోతున్నాయన్నారు. ఇప్పుడు వర్షాలు వచ్చినా కూడా కనీసం అరపంట కూడా రాదని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. మండలంలో వ్యవసాయం తర్వాత అనేక మంది రైతులు పశుసంపదపై ఆధారపడి జీవిస్తున్నారని వర్షాలు లేకపోవడంతో పశువులకు గడ్డి లేక 15,000 విలువచేసే ట్రాక్టర్ గడ్డిని 35 వేల రూపాయల వరకు ఖర్చుపెట్టి కొనవాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపారు. చాల కూరు పంచాయతీలో సుమారు 300 మంది పాడి రైతులు ఉంటే కేవలం 25 ప్యాకెట్లు మాత్రమే ప్రభుత్వం 50 శాతం సబ్సిడీ మీద భూస అందించిందని అన్నారు. అదేవిధంగా మాగే చెరువులో 160 మంది రైతులు ఉంటే కేవలం 6 ప్యాకెట్లు మాత్రమే భూసా అందించారన్నారు. రైతులకు భూసా అందించామని గొప్పలు చెప్పడం తప్పా రైతులకు ఎటువంటి ఉపయోగం లేదన్నారు. పాడి రైతులకు అవసరమైనంత బూస అందించడం లేదని విమర్శించారు. ప్రస్తుతం ఎల్ఈనో ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా వేరుశనగ రైతులు, కంది రైతులు, ప్రత్యామ్నాయ పంట రైతులు, పాడి రైతులు, గొర్రెలు మేకల పెంపకం దారులు, కరువు కోరల్లో చిక్కుకొని ఇబ్బంది పడుతున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి సత్యసాయి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించడంతోపాటు రైతులకు అవసరమైన గడ్డి, బూసా, దానాలను 100% సబ్సిడీతో అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు భాస్కర్, నందగోపాల్, సత్తి రైతులు పాల్గొన్నారు.

## పెనుకొండ టైలర్స్ సొసైటీ అధ్యక్షుడిగా నజీర్ అహ్మద్

**టైలర్లు ఐక్యంగా ముందుకు సాగాలి: శ్రీరాములు**




**పెనుకొండ సెప్టెంబర్ 10 తెలుగు స్వరం:** దర్జీల సంక్షేమం, ఐక్యత కోసం ఆంధ్రప్రదేశ్ టైలర్స్ సొసైటీ ఆధ్వర్యంలో పెనుకొండ నియోజకవర్గ టైలర్స్ సొసైటీని ఏర్పాటు చేశారు. గురువారం పెనుకొండ ఆఫీసర్స్ క్లబ్‌లో రాష్ట్ర టైలర్స్ సొసైటీ అధ్యక్షుడు ఆకాశపు వి.వి.ఎల్.ఎన్. స్వామి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెనుకొండ పట్టణానికి చెందిన ఎస్. నజీర్ అహ్మద్‌ను నియోజకవర్గ టైలర్స్ సొసైటీ అధ్యక్షుడిగా 2026 సెప్టెంబర్ 10 నుంచి 2029 సెప్టెంబర్ 10 వరకు నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు నియామక ఉత్తర్వులు అందజేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ జెడ్పీటీసీ సభ్యుడు కోనాపురం ఈశ్వరయ్య, పెనుకొండ పట్టణ టీడీపీ అధ్యక్షుడు శ్రీరామ్ యాదవ్, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ డీవీఎంసీ సభ్యుడు ఎం.ఎన్. మూర్తి హాజరయ్యారు. నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన టైలర్లు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోనాపురం ఈశ్వరయ్య మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని దర్జీలంతా ఐక్యంగా ఉంటూ సొసైటీలో సభ్యత్వం తీసుకోవాలని సూచించారు. సంఘంలో సభ్యత్వం పొందడం ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హత పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. పట్టణ టీడీపీ అధ్యక్షుడు శ్రీరామ్ యాదవ్ మాట్లాడుతూ.. పెనుకొండలో టైలర్లు తొలిసారిగా సంఘంగా ఏర్పడి ముందుకు రావడం అభినందనీయమన్నారు. సొసైటీకి తనవంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం గృహ నిర్మాణ పథకానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నందున సొంత ఇళ్లు లేని టైలర్లు దరఖాస్తు చేసుకోవాలని, అలాగే అర్హులైన వారు ఎన్టీఆర్ భరోసా పింఛన్లకు కూడా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎం.ఎన్. మూర్తి మాట్లాడుతూ.. కుట్టు మిషన్ అభివృద్ధికి కృషి చేసిన శాస్త్రవేత్తల సేవల ఫలితంగా దర్జీ వృత్తి ప్రపంచవ్యాప్తంగా విస్తరించిందన్నారు. టైలర్ల వృత్తికి ప్రభుత్వ ప్రోత్సాహం, సంక్షేమ పథకాలు అందేలా సంఘాలు సమష్టిగా కృషి చేయాలని కోరారు. రాష్ట్ర అధ్యక్షుడు ఆకాశపు వి.వి.ఎల్.ఎన్. స్వామి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రభుత్వం గుర్తింపు పొందిన టైలర్స్ సొసైటీ ఆధ్వర్యంలో దాదాపు 26 జిల్లాల్లో సంఘాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అందులో భాగంగానే పెనుకొండలో నియోజకవర్గ టైలర్స్ సొసైటీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సొసైటీ ద్వారా టైలర్లకు పలు ప్రయోజనాలు, సంక్షేమ పథకాలు అందే అవకాశం ఉందన్నారు.ప్రతి టైలర్ సొసైటీలో సభ్యత్వం తీసుకుని సంఘాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ముఖ్య అతిథులను చైర్మన్, సంఘం సభ్యులు శాలువాలు, గజమాలతో సత్కరించారు.

## పెనుకొండ నగర పంచాయతీలో 28 పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా విడుదల



**పెనుకొండ సెప్టెంబర్ 10 తెలుగు స్వరం:** పెనుకొండ నగర పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేయనున్న పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాను గురువారం విడుదల చేశారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనల మేరకు మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో 23 వార్డులకు మొత్తం 28 పోలింగ్ కేంద్రాలను ప్రతిపాదిస్తూ ముసాయిదాను రూపొందించారు. జిల్లా ఎన్నికల అథారిటీ, జిల్లా కలెక్టర్ ఆమోదం అనంతరం ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాను ప్రజలతో పాటు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల అభిప్రాయాలు, అభ్యంతరాల కోసం ప్రచురించినట్లు అధికారులు తెలిపారు. ఈ జాబితాను సంబంధిత ప్రభుత్వ కార్యాలయాల్లో, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. ముసాయిదా పోలింగ్ కేంద్రాలపై ఏవైనా అభ్యంతరాలు లేదా సూచనలు ఉంటే సెప్టెంబర్ 11వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు పెనుకొండ నగర పంచాయతీ కమిషనర్ కార్యాలయంలో లిఖితపూర్వకంగా సమర్పించాలని అధికారులు సూచించారు.


Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A5612 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881